Regd No. H. 48 / M. 3815

వెడిపత్రిక కం౯౦౨

To Let



To Let

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౮ ● హైదరాబాదు దక్కను శా. శ. ౧౮౭౫ స్వభాను ఆశ్వీజ శు. ౫ (౨౮ ౧౨ ౧౩౬౩ ఫ) సోమవారము ● సంచిక ౯౨

హత్యాభియోగములో అనుమానితునికి సంకెళ్లు

మేజిస్ట్రేటు ఆక్షేపణ

బొంబాయినగరములో యస్ప్లనేడు కోర్టులో ప్రధానరాజధాని మేజిస్ట్రేటుఅగు ఆస్కార్ హెచ్. బ్రౌన్ గారిసమక్షములో సెప్టెంబరు ౨౧ తేదిన ఒకహత్యాభియోగవిచారణ సందర్భమున హత్యచేసినవాడని అనుమానమునకు పాత్రుడైన బాబుసింగు అనువానిని సంకెళ్లు వేసి పోలీసులు విచిత్రమైన సంకెళ్లు వేసితెచ్చిరి. ఆపోలీసులతోటి బొంబాయిపోలీసు అధికారియగు పద్యాలు ఉండెను. మేజిస్ట్రేటుఆయధికారితో ఆఅనుమానితునిసంకెళ్ళతోనేవేసి తెచ్చినతర్వాత అతనినిరిమాండులోనుంచుటకై యివ్వబడు దరఖాస్తుల నాలోచించవచ్చునని అసంకెళ్ళను కంచరి వాడుగాని తీయజాలడని పోలీసుఅధికారి చెప్పగా అప్పటికిమాత్రము అఅనుమానితుని రిమాండులో నుంచుటకు ఆజ్ఞనిచ్చి, పురలవారిసమయమున తానట్టిసంకెళ్ళబంధమును చూచినట్టుపడుటలేదనియు, బొంబాయిలోనైనను మానవలజ్జగాచూతముగాని ... మేజిస్ట్రేటు చెప్పెను.

భోజనధాన్యముల కరవునివారణకు సూచనలు

ఇండియాప్రభుత్వపు ఉపసంఘమువారి నివేదికలోని అంశములు

ఇండియాప్రభుత్వమువారు ఇండియాలో భోజనధాన్యములకరవును తొలగించుటకు దేశమంతటికి ఒకవిధానమునుసూచించుటకై సర్ యడ్వర్డ్ గ్రిగరీగారిఅధ్యక్షతన ఒకఉపసమితిని నియోగించియుండిరి. దీనికి "భోజనధాన్యముల విధానపు ఉపసమితి" యనిపేరుపెట్టిరి ఈసమితివారాలోచించిచేసిన సూచనలు సెప్టెంబరు ౨౦ తేదిన నివేదనగ్రంథరూపమున ప్రకటితములైనవి. ముఖ్యములైన సూచనలు ఈక్రిందివిధముగ నున్నవి.

ఇండియాకు వేరేదేశములనుండి ధాన్యము తెప్పించవలసినదేగాని ఇండియానుండి ఇతరదేశములకుపంపించరాదు. బియ్యమునుపంపించుట పూర్తిగామానవలెను. పోయినఅయిదేండ్లలో సంవత్సరమునకు సగటున ౧౦లక్షలటన్నుల ధాన్యము ఇతరదేశాలనండి ఇండియాకువచ్చుచుండెను అలెక్కనుబట్టి ఇకమీదమొదటపదు ౧౨లక్షలటన్నుల ధాన్యమును, అతర్వాత ప్రతిఏట ౧౦లక్షలటన్నుల ధాన్యమును ఇతరదేశములనుండి ఇండియాకుపంపించుచుండవలెను ఇండియాప్రభుత్వమువారి అధికారమనకే క్రమముగ భోజనపదార్థములనిలవ నొకదానిని ఏర్పాటుచేయవలెను. రైతులనుండి తక్కువగాధాన్యమును రాబట్టుటకై అతనికికావలసినసరకులను అతనికీయవలెను. అవిధమనసరాడ సాధ్యముకానిచో ప్రభుత్వమువారు రైతులకు వెండిబంగారములను విక్రయించుటకై ప్రయత్నించవలెను.

ప్రతిపట్టణములోను రోజుకి ఒక్కొక్కనికి అర్ధశేరువంతున తిండిధాన్యమును పరిమాణముప్రకారము ఇచ్చుఏర్పాట్లుచేయవలెను. లేవనుపస్థితి సేనలకై ప్రభుత్వమువారు ౬లక్షలటన్నుల ధాన్యములనుమాత్రమే కొనుచున్నారు. అందులో ౧౪లక్షలటన్నులుమాత్రమే బియ్యము ఇతరదేశములలోఉన్నసేనలకు పంపించినధాన్యముల పరిమాణముకూడ ఇందులోనేచేరిఉన్నది.

మంచిస్థితిలో నున్నకాలమందల కాటిన్యము చూడవచ్చును. కాని సామాన్యజనులకు ఒక్కొక్కనికి రోజుకి అర్ధశేరుధాన్యమునకు తగ్గరాదు. అదిఇండియాలో దొరకనిచో వేరేదేశములనుండి ధాన్యమును తెప్పించదగును.

బాంబుప్రేలుడు

మిరాజ్, సెప్టెంబరు ౨౩

షోలాపూరుహైస్కూలులో ఉపాధ్యాయులదియందు ఒకనాటుబాంబుప్రేలినట్లు ఇక్కడికి తెలిసినది.

షోలాపూరులోని నాదముల ... మకు బాంబు పదిహేను అపరాధములకై ఒక బాలకుని ... అరెస్టుచేయబడినాడు

ఇస్లాంపూరులో మహాదేవువాడీ పోవర్ అనునాయన భారతదేశరక్షణాయము క్రింద అరెస్టుచేయబడినాడు.

సూరత్, సెప్టెంబరు ౨౩

జలాల్పూరుసమీపమున ఒకగ్రామములో డోలేగి ప్రను నడిపించినందుకై ధీమభాయ్ దహ్యాభాయ్, కానజ్జిలల్లుభాయ్ జనువారలకు ... కఠినశిక్షవిధించబడెను.

బ్రిటిషుమిత్రమండలి యుద్ధాశయములకు ఇండియా వరిపిడిరాయి

బొంబాయి, సెప్టెంబరు ౨౩

"స్వాతంత్ర్యవర్గము" అను అర్థముగల ఇంగ్లీషుపేరుగల సంఘముయొక్క అధ్యక్షుడగు ప్రొఫెసర్ పి.వి. వాడియాగారు ఒకప్రకటనలో ఇట్లు తెలిపినారు.—

ఇంతకాలమునుండి ఇండియాను మిత్రులనిలిలచబడుచున్న కొందరి వచనములలో భారతీయులు యీయుద్ధసమయములో స్వాతంత్ర్యమును కోరుచున్నందుకు తప్పుపట్టుబడినది ఆస్ట్రేలియాసిన్నేరుగారు వాక్యములలోనున్న దేశములక్కను, కరపీడితములను దోచుకొనబడినవియునగు రాజ్యములకును మిత్రుడని మేము సదా భావించుచుంటిమి. అందువల్లఇపుడువారు అభివృద్ధి ప్రతికూలురతో చేరుటమాకు సంతాపకరమగుచున్నదనవలెను. బెర్ట్రాండు రసెల్ గారును, వారిపత్నియు కూడ ఇటీవల చెప్పిన వచనములందును అట్టిమార్పే కనబడుచున్నది ఈమిత్రులు రెండువిషయములను గమనించవలెను. భారతదేశస్వాతంత్ర్యము సంయుక్తజాతులలో చేరియున్న కొన్నిపెద్దప్రభుత్వములు యీయుద్ధము స్వాతంత్ర్యము కొఱకై చేయుబడుచున్నదని చెప్పుచున్నమాటలకు వరిపిడిరాయి అనునది మొదటిఅంశము. నేడు ప్రపంచమందు శాంతిని, సామరస్యమునను నిలబియున్న గొప్పపురుషుడు గాంధిగారొకరేఅనునది రెండవఅంశము. కొందరు భారతదేశముయొక్క సానుభూతి జపానీయులకు అనుకూలముగ నున్నదని ఆక్షేపించుచున్నారు. కొన్నిఏడ్లక్రింద ఇంగ్లండుమంత్రి చైనాపై జపాను ఆక్రమణయెడ సానుభూతిని వెల్లడించినపుడును, ఇట్లేకొన్నిఏడ్లక్రింద అమెరికాసంయుక్తరాజ్యము జపానుకు యుద్ధపుమందుసామగ్రిని పంపుచున్నారని అనుకొనబడుచుండినపుడును, ఇండియా ఒక్కటియే భారతజాతీయ కాంగ్రెసు మహాసభాముఖమున చైనాయెడ సానుభూతినితెలుపుటయేగాక చైనాకు వైద్యరాయబారమును పంపెయుండెనని వారలు గమనించదగును."

చానడి దహనమునకై అరెస్టులు

మిరాజు, సెప్టెంబరు ౨౨

మంజాపడాలిలో చావడిన్నికాగితాలను తగులబెట్టినసందర్భమున కొల్హాపూరులో అప్పాసాహిబు రామచంద్రరావుజాధవు అను నాయనను అరెస్టుచేసినారు.

బొంధు సంస్థానమునకు చెందిన ... పదకు రాంపకేటును కొల్హాపూరులో అరస్టుచేసినారు

(యు. ప్రె.)

మహా ఘనత వహించిన నైజాం స్టేటు రైల్వే

౧ అక్టోబరు ౧౯౪౩ నుండి ప్యాసింజరు రయిళ్లయొక్క టైముటేబిలు

పెద్దలైను

		2 ప్యాసి.	78 రైలుకార్	22 మిక్సడ్	4 ప్యాసి.	10 రైలుకార్	12 ప్యాసి
		గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.
వాడి	పో	8 30		ఎక్సు పర్లివైజనాథ్	12 43	ఎక్సు బిదర్	
వికారాబాదు	రా	6 28		20 42	15 27	18 15	
	పో	6 35		20 59	15 35	18 21	
బేగంపేట	,,	8 2		22 54	16 51	10 31	
హైదరాబాదు ఓ. జి.	రా	8 19		23 10	17 8	19 45	
	పో	8 33	11 35	23 20	17 18	19 53	19 17
సికిందరాబాదు	రా	9 5	12 2	23 55	17 50	20 20	19 48
	పో	9 45	12 8				20 10
భోంగీర్	,,	10 53	13 3				21 11
కాజీపేట	రా	13 6	14 50				23 2
						14 మిక్సడ్	6 జి. టి. ఎక్సు
బల్లార్షా	రా						21 35
	పో					15 30	ఎక్సు ఢిల్లీ 22 0
కాజీపేట	రా					22 20	3 12
						8 మిక్సడ్	
	పో	13 22	14 55			23 50	3 49
వరంగల్	,,	13 33	15 5			0 4	4 1
డోర్నకల్ జంక్షన్	రా	15 28				2 19	5 41
	పో	15 50				2 39	6 1
బెజవాడ	రా	19 0				7 10	8 40
	పో						మద్రాసు 9 5

		1 ప్యాసి	7 మిక్సడ్			5 జి. టి. ఎక్సు			77 రైలుకార్
		గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.
బెజవాడ	రా					17 30			
						ఎక్సు మద్రాసు			
	పో	5 50	20 0			17 55			
డోర్నకల్ జంక్షన్	రా	9 16	23 37			20 19			
	పో	9 36	23 54			20 44			
వరంగల్	,,	11 39	3 1			22 29			17 5
కాజీపేట	రా	12 0	3 25			22 46			17 16
			13 మిక్సడ్						
	పో		5 10			23 30			
బల్లార్షా	రా		12 45			4 50			
	పో					ఢిల్లీకి 5 15			
				11 ప్యాసి	3 ప్యాసి		9 రైలుకార్	21 మిక్సడ్	
కాజీపేట	రా								
	పో	12 32		4 10					17 21
భోంగీర్	,,	15 19		6 10					18 50
సికిందరాబాదు	రా	16 35		7 17					19 43
	పో	17 24		7 32	9 25		10 25	5 35	19 52
హైదరాబాదు ఓ. జి.	రా	17 57		8 0	9 54		10 50	6 0	20 25
	పో	18 15			10 8		10 55	6 25	
బేగంపేట	,,	18 29			10 22		11 8	6 44	
వికారాబాదు	రా	20 16			11 55		12 24	9 20	
	పో	20 34			12 15		12 30	9 50	
వాడి	రా	23 25			15 25		బిదర్‌కు	పర్లీకి	

బ్రాంచిలైను రైళ్లు

వికారాబాదు - పర్లి - వైజనాథ్ సెక్షన్

		21 మిక్సు	9 రైలుకారు			15 రైలుకారు	22 మిక్సు
		గం. ని.	గం. ని.			గం. ని.	గం. ని.
		ఎక్సు సి. బా.	ఎక్సు సి. బా.	పర్లి-వైజనాథ్	పో		7 0
వికారాబాదు	రా	9 20	12 24	మహమ్మదాబాదు బిదర్	రా		16 20
	పో	9 50	12 30		పో	16 34	17 12
మహమ్మదాబాదు బిదర్	రా	13 30	14 10	వికారాబాదు	రా	18 15	20 42
	పో	14 22			పో	18 20	20 59
పర్లి-వైజ్‌నాథ్	రా	22 35				సికిం. 36	సికిం. [illegible]

డోర్నకల్ జంక్షన్—సింగరేణికాలరీసు సెక్షన్

		16 మిక్సు			15 మిక్సు
		గం. ని.			
డోర్నకల్ జంక్షన్	పో	16 50	సింగరేణి కాలరీసు	పో	[illegible]
సింగరేణి కాలరీసు	రా	18 20	డోర్నకల్ జంక్షన్	రా	[illegible]

డోర్నకల్ జంక్షన్—భద్రాచలంరోడ్డు సెక్షన్

		18 మిక్సు	20 మిక్సు			17 మిక్సు	19 మిక్సు
		గం. ని.	గం. ని.			గం. ని.	గం. ని.
డోర్నకల్ జంక్షన్	పో	9 40	2 34	భద్రాచలంరోడ్డు	పో	[illegible]	[illegible] 10
భద్రాచలంరోడ్డు	రా	11 [illegible]	[illegible]	డోర్నకల్ జంక్షన్	రా	15 20	8 [illegible]

చిన్నలైను

			35 ప్యాసి.		41
		గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.
ద్రోణాచలము	పో		11 30		15 50
కర్నూల్ టౌన్	రా		12 49		17 10
	పో		13 10		
		37 ప్యాసి.			
మహబూబునగర్	రా		16 48		
	పో	6 46	16 56	34 ప్యాసి.	32 ప్యాసి
హైదరాబాదు యం. జి.	రా	10 4	19 57		
	పో	10 8	20 5	5 40	17 20
సికిందరాబాదు	రా	10 27	20 25	6 5	17 4
	పో			6 28	18 10
నిజామాబాదు	రా			11 5	22 50
	పో			11 17	23 2
నాందేడ్	,,	44		14 20	1 52
పూర్నా	రా	మిక్సడు		15 8	2 32
	పో	17 0		15 28	2 52
పర్భని	రా	18 2		16 11	3 27
	పో	18 20		16 21	3 37
		పర్లికి			
జాల్నా	రా			19 19	6 15
	పో			19 34	6 32
ఔరంగాబాదు	,,			21 21	8 14
మన్మాడ్	రా			0 35	11 25

		33 ప్యాసి.	31 ప్యాసి.		
		గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.
మన్మాడు	పో	2 15	14 55		
ఔరంగాబాదు	,,	5 2	17 58		
				43 మిక్సు	
జాల్నా	రా	7 2	20 5		
	పో	7 14	20 20	ఎక్సు పర్లి	
పర్భని	రా	10 6	23 2	3 15	
	పో	10 11	23 7	3 49	
పూర్నా	రా	10 53	23 45	4 55	
	పో	11 15	0 5		
నాందేడ్	,,	11 56	0 50		
నిజామాబాదు	రా	15 3	3 46		
	పో	15 5	3 55		
				36 ప్యాసి.	38 ప్యాసి.
సికిందరాబాదు	రా	19 52	9 3		
	పో	20 18	9 23	5 40	17 28
హైదరాబాదు యం. జి.	రా	20 35	9 48	5 50	17 43
	పో			5 57	17 47
మహబూబ్‌నగర్	రా			8 40	20 55
	పో			8 58	42 మిక్సు.
కర్నూల్ టౌన్	రా			12 22	
	పో			12 45	17 55
ద్రోణాచలము	రా			14 5	20 20

బ్రాంచిలైనులు

పూర్నా—హింగోలి సెక్షన్

		45 మిక్సడు			46 మిక్సడు
		గం. ని.			గం. ని.
పూర్నా	పో	6 10	హింగోలి	పో	11 5
హింగోలి	రా	10 5	పూర్నా	రా	14 45

పర్భణి—పర్లి—వైజ్‌నాథ్ సెక్షన్

		44 మిక్సడు			43 మిక్సడు
		గం. ని.			గం. ని.
		ఎక్సు పూర్నా	పర్లి-వైజనాథ్	పో	23 43
పర్భణి	రా	18 2	పర్భణి	రా	3 15
	పో	18 20		పో	3 49
పర్లి-వైజ్‌నాథ్	రా	21 58			పూర్నాకు

నిజామాబాద్—జానకంపేట్—బోధన్ సెక్షన్

		50 మిక్సు	52 మిక్సు			49 మిక్సడు	51 మిక్సడు
		గం. ని.	గం. ని.			గం. ని.	గం. ని.
నిజామాబాదు	పో	6 0	15 30	బోధన్	రా	8 40	18 0
బోధన్	రా	7 50	17 15	నిజామాబాదు	పో	10 35	19 50

రైళ్లునిలచు ఈ క్రింది స్టేషనులు తీసివేయబడినవి

5 జి. టి. ఎక్సుప్రెస్ కొండపల్లి, జానకలును మరియు జమికుంట

6 జి. టి. ఎక్సుప్రెస్ రెచ్నిరోడ్డు, జమికుంట, నేకొండ, ఎఱుపలయం మరియు కొండపల్లి

78 } రైలుకారు
77 } రైలుకారు ఘట్కేసర్ మరియు రాయగిర్.

9 రైలుకారు ఫతేనగర్, లింగంపల్లి మరియు గొల్లగుడ.

10 రైలుకారు లింగంపల్లి మరియు గొల్లగుడ

34 ప్యాసెంజరు గొడవల్లి.

సికిందరాబాదు
1 సెప్టెంబరు 1943

ఆర్. హైదరీ
ఏజంటు, ఛీఫ్ ట్రాన్స్పోర్టేషను
సూపర్ ఇంటెండెంట్

నోటు:—ఈ టైములు కొద్ది మార్పు చేయనైనవి.

గోలకొండపత్రిక

స్వభాను సం॥ర ఆశ్వీజ శు॥ ౫ సోమవారము

శ్రీ. శ్రీ. రామానందఛటర్జి

జగత్ప్రసిద్ధ రచయిత రామానందఛటర్జీగారు ౩౦ సెప్టెంబరు నాడు చనిపోయిరి. వారికి ౭౮ ఏండ్లునిండి కొన్ని మాసాలక్రిందటనే ౭౯వ సంవత్సర మారంభమయ్యెను. ఇంచుమించు సహస్రమాన జీవి. అతడు నడుపుచు వచ్చినట్టి మాడరన్ రెవ్యూఅను ఇంగ్లీషు మాసపత్రిక జగత్పత్రికలలో అగ్రశ్రేణియందు చేరినట్టిది.

వారు బెంగాలు మండలమువారు. బంకూరాజిల్లాలో క్రీ. శ: ౧౮౬౫లో జన్మించిరి. యౌవనదశలో రెండు మూడుతావుల ఉపాధ్యాయులుగా పనిచేసిరి. ౧౯౦౧లో "ప్రభాసి" అను వంగమాసపత్రికను ప్రారంభించిరి. ౧౯౦౭లో మాడరన్ రెవ్యూను ప్రారంభించిరి. అటుతర్వాత విశాల భారతి అనుపేరుతో హిందీ మాసపత్రికను కూడా ప్రారంభించిరి.

వారు రాజకీయముగా ఏప్రత్యేకవర్గమునకు చేరినవారువారు. విశేషముగా కాంగ్రెసువాదమును సమర్థించెడివారు, కాని కాంగ్రెసులోని కొన్ని పద్ధతులతో భిన్నించినప్పుడు వాటిని జంకకుండా విమర్శించుచుండిరి. వారికి సంఘసంస్కారమందు అత్యంతమగు ప్రీతి. వారు బ్రహ్మ సమాజోద్దేశములతో ఏకీభవించునట్టివారు. హిందూమతమునకు జాతి కులభేదాలు అత్యంతనష్టకారియనియు- వాటిమూలమున సంఘము దుర్బలమై తేజోహీనమై ఐకమత్యదూరమైనదని వారభిప్రాయపడిన వారు. పంజాబులో "జాతి పాతితోడక మండలి" (జాతిధ్వంసకమండలి) అనుదానికి అధ్యక్షతవహించి దాని కార్యక్రమమును సాగించియుండినట్టివారు, కొన్ని సంవత్సరాలక్రిందట ఉత్తరసర్కారులలో కందుకూరి వీరేశలింగం పంతులవారివిగ్రహప్రతిష్ఠాపనకాలమందుఅధ్యక్షతవహించి వారిని గురించి తమ మాడరన్ రెవ్యూలో చాలావ్రాసియుండిరి.

వారు మాసపత్రికల నడిపినవారేయైనను వారిని కొంతకాలమువరకు ఇండియన్ జర్నలిస్టు సంఘమువారు తమ సంఘానికి అధ్యక్షులనుగా నియమించియుండిరి. సాధారణముగా దినపత్రికలను నడపువారే గొప్పవారనియు ఏనెల దినాలకో ఒకమారు ప్రచురించే మనపత్రిక ముఖ్యమైనది కాదనియు, దాని సంపాదకు డేమంతగొప్పవాడు అనియు జనులభిప్రాయ పడుదురు. ఇతరుల సంగతి యేమోకాని రామానంద ఛటర్జీ ఒక అపూర్వవ్యక్తి. అందరొక ముఖ్యవిషయాన్ని ఒకవిధముగా విమర్శించితే ఛటర్జిగారు ఎవ్వరికినీస్ఫురించని భావాను బయటపెట్టి విమర్శించేవారు. వారివ్రాతలలో పటుత్వము, దిట్టతనము, నవ్యత, ధ్వని, ఉత్సాహం ప్రతిపంక్తిలోను వ్యక్తమగుచు డెడిది. వారి వ్యాఖ్యానను ప్రతి పత్రికలోను పాఠకులు శ్రద్ధతోచదివి యానందించుచుండెడివారు. ఒక ఇంగ్లీషులోనే కాక వారు బెంగాలి హిందీలోకూడా చాలా గొప్పసేవచేసినారు.

వారికి బెంగాలుపై ఎక్కువ ప్రేమ. అది సహజమే. వారిమూలాన బెంగాలు రచయితలు, కవులు, చిత్రకారులు, పరిశోధకులు, పలువురు ప్రఖ్యాతికి వచ్చిరి. వారిలో ఇంకొక విశేషమేమన కేవలము హిందూస్తానీ చిత్రకళనే వారు తమ పత్రికలో ప్రకటించుచువచ్చినారు. అందులోను నూటికి ౯౯ పాళ్ళు బెంగాలీ చిత్రకారులే ఆ యభిమానము అనియమము మన తెనుగువారిలో చాలాతక్కువ. మన తెనుగువారు త్రివేణి, ట్వంటియత్ సెంచురీ, మున్నగు అంగ్ల మాస త్రైమాసపత్రికలను స్థాపించిరికాని వాటిని సక్రమముగా నడుపజాలని వారైరి. మాడరన్ రెవ్యూ పుట్టినదాది నేటివరకు అవిచ్ఛిన్నముగా, ఏలోపమునులేక, సకాలములో, ఉత్తమమగు విషయాలతో ప్రకటితమగుచు వచ్చినది. టాగోరు, ఆండ్రూసు, సండర్ లెండు, సుధీంద్రబోసు, నిహాల్ సింగ్ మున్నగు వారెందరో ఆపత్రికకు నిరంతరము వ్రాయుచుండిరి.

ఛటర్జీగారు వృద్ధాప్యములో మరణించినను. ఇంకాకొన్ని యేండ్లు జీవించి దేశసేవ చేయునట్లు పరమేశ్వరు డనుగ్రహించలేదు కదాయని విచారమగుచున్నది.

పత్రికా ప్రపంచములో ఛటర్జీకి గొప్పస్థాన మేర్పడినది. వారి యాత్మకు శాంతిని కోరుచు వారి కుత్తమగతి కలుగుగాకయని కోరుచున్నాము.

గురువారం పత్రిక రాదు

నవరాత్రులు, విజయదశమివచ్చుట చేత ఆచారప్రకారము ఆనాడుఅనగా గురువారము ౭ అక్టోబరునాడు పత్రిక వెలువడదు. గో. ప స.

రెడ్డిజనసంఘ రజతోత్సవము

ఆహ్వానసంఘపు కార్యనిర్వాహకవర్గము

పైరజతోత్సవమునకు తగినఏర్పాట్లను విచారించుకొనుటకుగాను ఈక్రిందివారిని ఆహ్వానసంఘ కార్యనిర్వాహకసభ్యులుగా ఎన్నుకొనబడినది.

అధ్యక్షులు-శ్రీమంతు రాజా కామేశ్వరరావు బహద్దరుగారు, ఉపాధ్యక్షులు-శ్రీరాజా బహద్దరు వేంకటరాంరెడ్డిగారు, కార్యదర్శి-శ్రీ ఆర్. దామోదరరెడ్డిగారు బారిష్టా, సంయుక్త కార్యదర్శి- పి వీ. నారసింహారెడ్డిగారు, నగర సభ్యులుకూడ. ప్రతాపరెడ్డిగారు, కొండా వెంకట రంగారెడ్డిగారువకీలు, పి. శ్రీనివాస రెడ్డిగారు, ఆర్ రామలింగారెడ్డిగారు ఇంజనీయర్, మహబూబునగరసభ్యులు- నారాయణరెడ్డిగారు, దేశముఖు నాదిగారు, అత్రాపుబల్దా-రావివారాయణరెడ్డిగారు, నల్లగొండ-వెదిరె గోపాల్ రెడ్డిగారు వకీలు, వరంగలు-జన్నారెడ్డి నరసింహారెడ్డిగారు దేశముఖు కమ్మరకుంట, నిజామాబాద-హనుమంతరెడ్డిగారు చౌటపల్లి, కరీంనగరం-బి. వెంకటరామరావుగారు బి- ఏ- యల్ - యల్ - బి, బాగాతు- వకీలు కె పుల్లారెడ్డిగారు, మెదకు- దొంతిగోపాల్ రెడ్డిగారు, ఆదిలాబాద- రాజరెడ్డిగారు-

వేమన ఆంధ్రభాషా నిలయము నాంపల్లి హైదరాబాదు

౫-౧౦-౪౩ వ. మంగళవారము సాయంత్రము ఆరు గంటలకు నిలయమందిరమున హాస్యకళానిధియగు శ్రీ భమిడిపాటి కామేశ్వరరావు బి. ఏ. ఎల్. టి గారు "ఆంధ్రములో పద్యరచనము" అను విషయమునుగూర్చి ఉపన్యసించెదరు.

శ్రీకృష్ణ దేవరాయంధ్ర భాషా నిలయ ఉపన్యాస సభలు

౪, ౬, ౭ అక్టోబరు ౧౯౪౩, సోమ, బుధ, గురువారములలో సా॥ ౬ గంటలకు, వరుసగా హాస్యకళానిధియైన శ్రీభమిడిపాటి కామేశ్వరరావు, బి. ఏ. ఎల్. టి. గారిచే ఈక్రింది ఉపన్యాసములు జరుగును.

(౧) "ఆ ధ్రిములో హాస్యము"
(౨) "ఆంధ్రమున పద్యపరనమునుగూర్చి"
(౩) "ఆంధ్రమున పద్యపరనము"

కృతజ్ఞత

శ్రీయుత వల్లూరి బసవరాజుగారిని ఎక్సెల్సియరీ మాధ్యమిక పాఠశాలకు సహాయముచేయుటకై ౧౫దినాలక్రిందట అర్థించితిని. వారిదానమిట్టిదనగా తేనువారివద్దకుపోవుటకుమారుగా వారేనావద్దకుమరునాడువచ్చుట,మోకతో చినరితి సహాయముచేయుదు అన్నమాత్రాన ౧౦౦ రూపాయిలిస్తాను రేపురమ్మనిపంపడిఅని చెప్పిపోవుట, మరునాడుమనిషితో నాపాఠశాలనియమావళి సభ్యత్వపత్రమునుపంపగా అది చూచుకొని ౫౦౦ రూపాయీలు అయిదుకిస్తులలోఇత్తునని అంగీకరించుట నాకాశ్చర్యముకలిగించినది. ఇంతటిఆంధ్రాభిమానము వారిలో గాఢముగానున్నది అందరికిరుగిరు మాకార్యనిర్వాహకవర్గమువారు తమగాఢకృతజ్ఞతను వెల్లడింప తీర్మానించి దానినివారికి పంపుకొనుచున్నాను ఇతలోవారికినాప్రేమపూర్వకమగు కృతజ్ఞతను పత్రికాద్వారా మనవిచేసుకొనుచున్నాను.

చ సు. ప్రతాపరెడ్డి
గౌ. కార్యదర్శి

౨౬-౯-౪౩ తేది మలకపేటయందు శ్రీమతి రంగమ్మఓబుల్ రెడ్డిగారి అధ్యక్షతన మహిళాసమావేశము జరిగినది-కార్యదర్శిని మహిళాసభతీర్మానాలవిషయమై మాట్లాడిరి, కలవకుంట్ల సరస్వతీదేవిగారు స్త్రీసాంఘిక దురాచారాలనుగూర్చి మాట్లాడిరి- శ్రీసీతాకుమారిగారు మహిళోద్యమవ్యాప్తినిగూర్చి మాట్లాడిరి. మలకపేట మహిళాసంఘమునకు ఎన్నికలు జరిగెను.

* *

ని. రా. సారస్వత పరిషత్తుపరీక్షలు

పైపరిషత్తుపరీక్షలకు కొన్ని పాఠ్యగ్రంథాలు నిర్ణయించియుంటిమి. అందు సరియగుపుస్తకాలు దొరుకుటలేదు. ఎక్కడకువ్రాసినా దొరకవని జవాబువచ్చినది. అందుచేతవాటికిబదులుగా మరినాలుగుఏర్పాటుచేసి ముందుపత్రికలో తెలుపుచున్నాము. ఈకారణంచేత ఆలస్యమైనందున పరీక్షతేదీలోమార్చినాము. పరీక్షలు జనవరిరెండవవారములోజరుగును ఇతరవివరాలు ముందుపత్రికలో తెలుపుదుము.

బి. వె. శేషయ్య,
కార్యదర్శి.

మ-ఘ-వ నిజాంగారు ఇట్లుపత్రికాప్రకటనచేసినారు. "ప్రతిపాయిగా (శ్రీనిజాముదాంత్‌ము క్షుద్బాధానివారణసంఘానికి)౧౦౦౦రూ॥ప్రకారం మొత్తము ౬౦౦౦రూ॥ ఇయ్యగలరు. కమిటీలో దివానీ సర్ఫెఖాసు మెంబర్లుండగలరు. ఈసంఘము కేవలం హైదరాబాదురాష్ట్రంకొరకే పనిచేయగలరు. బయటిప్రాంతంతో సంబంధముండదు.

* *

ఆంధ్రభవననిర్మాణనిధి

౧ ౧౦-౪౩ వ తరువాతవచ్చినవిరాళములు -

శ్రీఅప్పివేంకట రాజయ్యగారు	రు ౧౧
శ్రీడాక్టరుగోపాలరావుగారు	,, ౫
శ్రీఘంటారంగారెడ్డిగారు	,, ౧౧
శ్రీకొండావేంకట రంగారెడ్డిగారు	,,౧౧౬
	౧౪౩ ౦-౦
వెనకటివసూళ్ళ మొత్తము	౨౮౬౫-౯-౦
	౩౧౦౮-౯-౦

దాతలకుకృతజ్ఞతావందనములు
మా. హనుమంతరావు,
౨౧-౧౦-౪౩వ॥

సతీశిక్షు

బొంతాలతాలుకాలో గతసంవత్సరం రంగయ్యఅనునతడుచావగా అతనిభార్యసహగమనము చేసెను. ఆమెకుఆపనికై సాయపడి వారని ౧౫మందిపై కేసుపెట్టిరి క్రిందికోర్టుసాక్ష్యం సరిగాలేదని కొట్టివేసెను. హైద్రాబాదుకోర్టు అపీలులోకొందరిని ౨౦ఏండ్లశిక్షకొందరికి ఏడాదిశిక్షకొందరికి ౬ నెలలశిక్షయిచ్చిరి. సర్కారీవకీలు ఆర్ దామోదర రావుగారు.

ఇటలీలోజర్మనులు పారిపోవుచున్నారు

జర్మనుసేన దక్షిణఇటలీనుండి తొందరగాతిరిగి పారిపోవుచున్నది. వసూవియస్ పర్వతమువద్దనున్న పాంపీఅనుప్రాచీన ఇటలీపట్టణముఇంగ్లీషు సైన్యంవశమైనది. దానికిపైభాగములోనున్న నేపిల్సుదిక్కుసైన్యము ౩౦ సెప్టెంబరునాడే నడచుట ప్రారంభించెను. జర్మనులు పారిపోవుచుండుటచేత మిత్రమండలిసైన్యములోని అయిదవదళము విజయవంతముగా ముందుకు సాగుచున్నది. ౩౦సెప్టెంబరునాటికే జర్మనులు నేపిల్సుపట్టణమును ఖాళీచేయుటకు మొదలుపెట్టిరి. ౧అక్టోబరునాడు ఇంగ్లీషుసైన్యము నేపిల్సుపట్టణములో ప్రవేశించినది.

ఇక రష్యారంగములోకూడా జర్మనులు ఓటమిపాలాయనము చిత్రగించుచున్నారు. తెల్లరష్యాభాగములో జర్మనులు వెనుకకు తగ్గిపోవుచున్నారు. రష్యనులు వెంటాడుచున్నారు. క్రిమేవు అను పట్టణాన్ని రష్యనులుపట్టుకొన్నారు.

శ్రీభమిడిపాటి కామేశ్వరరావుగారు

వీరుసుప్రసిద్ధరచయితలు హాస్యమండునిధి. కథలు నాటకాలు చాలావ్రాసినారు. వారినిగూర్చి ఒకరాజమండ్రిమిత్రులు ఇక్కడి వారికొకరికిట్లు వ్రాసినారు. దానినిబట్టి శ్రీకామేశ్వరరావుగారినిగూర్చి ఇక్కడివారుకొంతతెలిసి కొనగలరని యుదాహరింపబడుచున్నది. ఆవిషయము లిట్లున్నవి.

"భమిడిపాటికామేశ్వరరావుగారు హైద్రాబాదురానున్నారు. దసరాలోవారంపదిదినాలు వారు అక్కడ వుండవచ్చు, డాక్టర్ పి. వీ. రమణయ్యగారు ప్రోత్సాహపరుస్తున్నారు. అదిదయింతవరకు కొనసాగుతుందో చెప్పలేను, గాని వారికి వీరికీ కూడా వుద్దేశంవుంది. కామేశ్వరరావుగారికి, ఆక్కడ తమప్రతిజ్ఞ కనబరచాలని చాలాఉత్సాహం వున్నది మరిముఖ్యముగా చూడవలసినది వారికావ్యపఠనం. తిక్కన్న, శ్రీనాథాదుల గ్రంథభాగాలను వారురాగంలేకుండ చాలాగొప్పగా పఠిస్తారు ఆదివిన్నవారిలో ఆంధ్రులైనవారికి పూర్వాంధ్రవాఙ్మయమువిూద ఆదరాభిమానాలు కలిగితీరుతాయి. మొత్తంసభ్యులకు వారిహాస్యరచనలూ ఉపన్యాసాలూ ఎంతరంజకంగా ఉంటాయో సరసులకువిజ్ఞులకూ వారికావ్యపఠనం అంత ఆనందజనకంగా వుంటుంది.

జేనపల్లి గ్రామకమిటీ

సమావేశము

అత్రాపుబద్దాజిల్లా మక్తితాలూకాలో చేరిన జేనపల్లి గ్రామసంఘము తే ౧౮-౧౨-౫౨ తేదీన సత్యనారాయణరెడ్డిగారి అధ్యక్షతనసమావేశమై ఈ క్రిందితీర్మానములు అంగీకరించబడినవి.

తీర్మానములు

ప్రస్తుత ఆహారసంక్షోభమును పరిష్కరించుట కుఅధికాహారోత్పత్తియొక్క ప్రాముఖ్యతను ఈ కమిటీవారు దృష్టియందుంచుకొని ఎక్కువ చెరువులను మంచివిత్తనాలు ఉపయోగించి వేసంగి పంటలు అధికముగాపండించుటకు కృషిచేయవలయునని ఈగ్రామరైతులను కోరుచున్నారు.

అధికాహారోత్పత్తికి అవసరమైన యెరువులను మంచివిత్తనాలను వ్యవసాయపరికరములను అవసరమైనయెడల తక్కావి చౌకధరలకు ఈగ్రామరైతులకు సప్లైచేయుటకై ఈకమిటీవారు సర్కారు ప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నారు. ఈ గ్రామమునందుండు [illegible] దానిక్రింద [illegible] [illegible] [illegible] బాగుచేయించి అధికాహారోత్పత్తికి తోడ్పడవలయునని ఈకమిటీవారు సర్కారు ప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నారు.

ఈగ్రామమునుండి [illegible] ... కమిటీవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

అహారసమితి

[illegible]

బిజినేపల్లి జిల్లామహబూబునగరము

[illegible]

[signature]

గోలకొండపత్రికాసంపాదకులకు —

ఆర్యా! శ్రీ [illegible] ...

[illegible]

"Iquite appreciate your superb style and lucid language which are rare in such productions" [illegible]

[illegible]

అన్నాబుతొంకుదారుగారి ఆగ్రహము

మహబూబు నగరు

గోలకొండ పత్రికాధిపతిగారికి

నేనుఉదయము ౧౦ గంటలకు [illegible] తాలూకుదారుగారగు హబీబు మహమ్మదుగారి యొద్దకువెళ్ళి ౧౭ అక్టోబరు [illegible] సరియగు ౫౦ ౧౨ ౫౨ శనివారము సాయంత్రం ౬గంటలకు [illegible] సంబంధమైన బహిరంగసభ [illegible] (పాంఫ్లెట్) ప్రార్థిచేసి కవరులోయుంచి అందజేసితిని. అందుకువారు ఆగ్రహపడి ఇంతపూర్వమే మము తీసుకరాగూడదని కవరుతిరిగిచ్చి [illegible] ... నేను [illegible]

[illegible]

ఏగూరు చిన్నప్ప

ఆంధ్రజనసంఘ సంయుక్త కార్యదర్శి.

[illegible]

ఇట్టివి చేయుడు.

కు సీతారామయ్య—

[illegible]

చందా వివరాలు
సంవత్సరము చందా 6 పాతి రూపాయలు
ఆరునెలలకు „ 3-౧౦-౦ „
బ్రిటిషిండియాలో సంవత్సరాల కల్దారు
విడి ప్రతిక ౦-౧-౨
పాత ప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISFMENT

Volu 18 — No42 | *Published on every Monday and Thursday Hyderabad Dn* | 4 10 1943

మహాత్మాగాంధి జయంతి
సదాశివపేట ౨ ౧౦ ౪౩

నేను ప్రాతఃకాల ౭ గంటలకు శ్రీ విశ్వనాథం బాశెట్టిగారి గృహములో బృహద్ యజ్ఞానంతరము మహాత్మాగాంధిగారి జయంతి జరుపబడెను. మహాత్మాగారిని గురించి శివచంద్ర పాఠశాల విద్యార్థులు సుందరధ్వనితో మధురముగ పాటలుపాడి జనుల మనంబులను సంతోషపరచిరి. తరువాత శ్రీశంకరదేవు ఉపాధ్యాయులుగారు మహాత్మాగారి ఆయుష్వృద్ధి గల్గుగాక యని ఈశ్వరునితో సమ్మిళిత ప్రార్థన గావించిరి తర్వాత జయజయకారములతో మహాత్మాగారి జయంతి ముగింపబడెను.

వంగాలు క్షుధాపీడితుల సహాయము

ఇక్కడి స్థానీయ మంతటంగారి ప్రయత్నము వలన వర్తకసంఘమువారు వంగాలు క్షుధాపీడితుల సహాయముకొరకు (౨౫౦) రెండునూరయేబది రూపాయలు శ్రీ పన్నాలాల్ పిత్తి ద్వారా శ్రీ డాక్టరు శ్యామప్రసాదు ముకర్జిగారికి పంపనైనవి.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Dn. Editor S. Pratapa Reddy, B.A., B.L.